అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 24 డిసెంబర్ 2024 పేజీలు : 04

ప్రజల సౌకర్యార్థం రవాణా సేవలు

రవాణా కార్యాలయాన్ని ప్రారంభించిన కూటమి నాయకులు

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, మొక్కలు నాటుతున్న మంత్రి

ధర్మవరం రూరల్ ,డిసెంబర్ 23: ప్రభాతవార్త

ప్రజలకు రవాణా శాఖ ద్వారా సేవలన్నీ సులభతరంగా అందించాలన్న ధ్యేయంతో ధర్మవరం మార్కెట్ యార్డ్ ప్రాంతంలో రవాణా శాఖ విభాగం ను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం వైద్య విద్య శాఖల మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ధర్మవరం మార్కెట్ యార్డులో రవాణా శాఖ అధికారులు కరుణాసాగర్, కదిరి ఎం.వి.ఐ వరప్రసాద్ , ధర్మవరం ఎం.వి.ఐ రాణి, ఏర్పాటుచేసిన ఆన్లైన్ సేవలను మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాహనాల కు సంబంధించి లైసెన్సు, రిజిస్ట్రేషన్, ఎల్ ఎల్ ఆర్, ఫిట్నెస్, పర్మిట్లు మంజూరు తదితర సర్టిఫికెట్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రజలు రవాణా శాఖ ద్వారా సేవలు పొందాలంటే హిందూ పురం ,అనంతపురం, కదిరి ప్రాంతాలకు వెళ్లే వారిని ప్రస్తుతం 90 కిలోమీటర్ల వరకు ప్రయాణించే శ్రమను తగ్గించి ప్రస్తుతం తాత్కాలికంగా రవాణా శాఖ కార్యాలయం ఏర్పాటుకు రాష్ట్ర గౌరవం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి , రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారాలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు అవసరమైన మేరకు రవాణా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు కనీస అవసరాలు కూడా తీర్చలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలో అనేక పరిపాలన నిర్మాణాత్మకమైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో శాశ్వత రవాణాశాఖ కార్యాలయంఏర్పాటు చేయుటకు ఆర్డిఓ మరియు రవాణా శాఖ అధికారి ద్వారా భూసేకరణకు సంబంధించి ప్రతిపాదన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో కొన్ని దశాబ్దాల కాలంగా రవాణా శాఖ కార్యాలయం లేని కారణంగా ప్రజల సమస్యలను గుర్తించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ధర్మవరం నియోజకవర్గం లోని బత్తలపల్లి, తాడిమర్రి ధర్మవరం పట్టణంతో పాటు రాప్తాడు నియోజకవర్గం లోని రామగిరి, సి.కే.పల్లి, కనుగానపల్లి మండల ప్రజానీకానికి కూడా ప్రమాణ శాఖ సేవలు అందించడం జరుగుతుందన్నారు. అందువల్ల ఈ ఆరు మండలాలకు సంబంధించిన ప్రజలు ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవా లని మంత్రి తెలిపారు. అంతేగాక చెరువులకు నీరు పటలకు సాగునీరు జలజీవన్ మిషన్ పనులు తదితర కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మరి ముఖ్యంగా పట్టణ గ్రామాలలో గుంతలు లేకుండా రహదారుల నిర్మాణం కోసం సుమారు రూ.26 వేల కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి నీరు అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు రూ. 70 వేల కోట్ల రూపాయల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించినట్లు మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో పెట్రోల్ ,డీజిల్ ఆదా చేసే క్రమంలో ఎలక్ట్రానిక్ వాహనాలు కూడా ప్రభుత్వం ద్వారా వాడుకలో రానున్నాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్ ధర్మవరం తెలుగుదేశం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ , రాష్ట్ర జనసేన నాయకులు చిలక మధుసూదన్ రెడ్డి , ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, పలువురు ప్రజా ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న పాలనలోనే బడుగువర్గాల అభివృద్ధి -మంత్రి సవిత

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలోనే బడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి ప్రాధాన్యం లభిస్తుంటుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల అభివృద్ధికి రూ.11.56 కోట్లు మంజూరు చేయడంపై ఆ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామికి మంత్రి ఎస్.సవిత ధన్యవాదాలు తెలిపారు. ఈమేరకు సోమవారం వెలగపూడిలోని రాష్ట్రసచివాలమంలో మంత్రిడోలాబాల వీరాంజనేయస్వామిని ఆయన కార్యాలయంలో మంత్రి సవిత మర్యాదపూర్వకం గా కలిశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల మరమ్మతులకు రూ.11. 56 కోట్లను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రిడోలా వీరాంజనేయులను కలిసి ధన్యవాదాలు తెలిపారు. గత జగన్ప్రభుత్వం ఎస్టీ,బీసీ,గిరిజన సంక్షేమ శాఖల హాస్టళ్లను గాలికొదిలేసిందన్నారు.

మంత్రి డోలా బాలవీరాంజనేయను సన్మానిస్తున్న మంత్రి సవిత

నాఎస్సీలు...నా ఎస్టీలు. నా బీసీలు...అంటూ బడుగు బలహీన వర్గాల వారిని జగన్ ఓటు బ్యాంకుగా చూశారన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ బిడ్డలు చదువు కోవడం జగన్కు ఇష్టంలేదన్నారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లను పట్టించుకోలేదన్నారు. చిన్న చిన్న మరమ్మతులకు నిధులు కూడా మంజూరు చేయలేదన్నారు. చివరికి విద్యార్థులకు ఇవ్వాల్సిన డైట్, కాస్మోటిక్ బిల్లులను కూడా చెల్లించలేదన్నారు.

సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే హాస్టళ్ల మరమ్మతులకు, విద్యార్థుల డైట్, కాస్మోటిక్ బిల్లులను కూడా చెల్లించిన విషయాన్ని మంత్రి సవిత తెలిపారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ బిడ్డల విద్యకు, అభివృద్ధికి చంద్ర బాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. బీసీ సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులతో పాటు విద్యార్థుల డైట్ బిల్లులను కూడా చంద్రబాబు ప్రభుత్వం మంజూరు విషయాన్ని మంత్రి డోలా బాల వీరాంజనేయులకు మంత్రి సవిత తెలిపారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల మరమ్మతులకు నిధుల మంజూరు చేసినందకు ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిని మంత్రి సవిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫైబర్ నెట్ సేవలు ప్రశ్నార్థకం

-గ్రామ సచివాలయాలకు అందని ఇంటర్నెట్ సేవలు
-నాలుగేళ్లుగా సొంత డేటాతోనే సేవలందిస్తున్న సిబ్బంది
-ఇంటర్నెట్ సేవల లోపం - సచివాలయం సిబ్బంది ఆవేదన

విడపనకల్లు, డిసెంబర్ 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామ సచివాలయాలు ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగవంతంగా అందించడానికి ఏర్పాటు చేశారు. అయితే ఈ సేవలను సక్రమంగా అందించేందుకు ఇంటర్నెట్ కీలకమైనదిగా ప్రభుత్వాలు గుర్తించాయి. ఇందులో భాగంగానే ప్రభుత్వ సేవలను సులభతరంగా ప్రజలకు చేరువచేసే ఉద్దేశ్యంతో గ్రామ సచివాలయాలకు ఏపి ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించేందుకు గతంలో భారీ నిధులను కేటాయించారు. అయితే 2020లో మండలంలో మొత్తం 17 గ్రామ సచివాలయాలకు ఏపి ఫైబర్ నెట్ కనెక్షన్లు అందించారు.

పనిచేయని ఏపి ఫైబర్నెట్ రూటర్

పనిచేయని ఫైబర్ నెట్ రూటర్లతో టెక్నీషియన్ల 'సర్వీసు' డ్రామా : గత ప్రభుత్వం సచివాలయాలకు ఏపి ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్నెట్ సేవలను అందించేందుకు ప్రణాళికలు రూపొందించి ప్రణాళికలకు అనుగుణంగా లక్షల రూపాయలు ఖర్చు చేసి సచివాలయాల్లో రూటర్లను ఏర్పాటు చేసింది. గత నాలుగేళ్లుగా సచివాలయాల్లో ఏపి ఫైబర్ నెట్ ద్వారా ఇన్స్టాల్ చేసిన రూటర్లు వున్నప్పటికి సేవలు అందుబాటులో లేవు. సచివాలయం సిబ్బంది తమ సొంత ఫోన్లలో డేటా ప్లాన్లను కొనుగోలు చేసి ప్రజలకు సేవలందించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఉద్యోగులు విసుగెత్తిపోతున్నారు. ప్రతి నెలా రూటర్లను చెక్ చేస్తున్న టెక్నీషియన్లు సచివాలయం సిబ్బందితో సంతకాలు చేయించుకోవడం మాత్రమే చేయగా సమస్యను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. సిబ్బంది పునరావృతంగా ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేవని చెప్పినా టెక్నీషియన్లు సమస్యను పట్టించుకోకపోవడం విశేషం.

సిబ్బంది అసంతృప్తి - సత్వర పరిష్కారం కోసం డిమాండ్ : ఈ సమస్య ఒకటి రెండు సచివాలయాలకు మాత్రమే పరిమితం కాకుండా మొత్తం 17 గ్రామ సచివాలయాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. సచివాలయం ఉద్యోగులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇంటర్నెట్ సేవలు లేకుండా ప్రజలకు సేవలందించడం కష్టసాధ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం కేటాయించిన నిధులు వృధాగా మారడమే కాకుండా సచివాలయాల ఉద్దేశ్యాన్ని పూర్తిగా విస్మరిస్తున్న పరిస్థితి వుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సచివాలయాలకు ఇంటర్నెట్ సేవలు తక్షణమే అందించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని సచివాలయం సిబ్బంది, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

తక్షణం చర్యలు అవసరం : గ్రామీణ ప్రాంతాల ఇంటర్నెట్ అవసరాలను తీర్చేందుకు ప్రారంభించిన ఏపి ఫైబర్ నెట్ సేవలను అందించడంలో విఫమైందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫైబర్ నెట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల సచివాలయాల ఉద్దేశ్యం నెరవేరడంలో ఆటంకాలు ఎదురవుతున్నాయి. సచివాలయాల్లో పనికిరాని రూటర్ల స్థానంలో నూతన సదుపాయాలను కల్పించాలని టెక్నీషియన్ల విధి నిర్వహణపై సమీక్ష జరగడం అవసరం. ప్రజలకు, సచివాలయం సిబ్బందికి ఇబ్బందులు లేకుండా తక్షణమే సమస్యను పరిష్కరించాలని సిబ్బంది కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం : ఎంపిడిఒ ఈ విషయంపై స్థానిక ఎంపిడిఒతో మాట్లాడగా ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కొన్ని నెలల క్రితం నేను ఇక్కడ బాధ్యతలు చేపట్టాను. సమస్య పరిష్కారానికి అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

-ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అర్జీలను స్వీకరిస్తున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ , హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఇన్‌చార్జ్ కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, డిప్యూటి కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, శిరీష, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 326 అర్జీలను ఇన్‌చార్జ్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీలను గడువులోపు పరిష్కరించాలన్నారు. నిత్యం మానిటర్ చేస్తూ నాణ్యతగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, ప్రాధాన్యతగా వాటి పరిష్కారానికి జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెండింగ్ వాటిని సకాలంలో పరిష్కరించాలన్నారు. అనంతపురం కలెక్టరేట్ ఆవరణలో రైతు సాధికారసంస్థ, ఏపి ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులను ఇన్‌చార్జ్ కలెక్టర్ పరిశీలించారు. కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కారవేదిక నిర్వహించే ప్రతి సోమవారం ప్రకృతి వ్యవసాయం కింద సాగుచేసిన ఆకుకూరలు, కూరగాయలను అందరూ కొనుగోలు చేసేలా ఇక్కడ ఉత్పత్తులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ రోజు కూడేరు, బుక్కరాయసముద్రం మండలాలకు చెందిన రైతులు ప్రకృతి ఉత్పత్తులను ఏర్పాటు చేసి దాదాపు 7 వేల రూపాయల వరకు వ్యాపారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ వెంకటసుబ్బయ్య, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, ప్రకృతి వ్యవసాయం డిపిఎం లక్ష్మనాయక్, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా సైనిక్ సంక్షేమశాఖ అధికారి పి.తిమ్మప్ప, ఎల్‌డిఎం నర్సింగరావు, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి బిఎన్ వనజాఅక్కమ్మ, డ్వామా పిడి సలీంబాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, సర్వే ఏడి రూప్లనాయక్, డిఎల్‌డిఒ లలితాబాయి. డిటిసి వీర్రాజు, పిఆర్ ఎస్ఇ జహీర్‌అస్లాం, ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఒ వెంకటరమణనాయక్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, పిజిఆర్ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ, , కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి)శివ్‌నారాయణ్ శర్మ

కేక్ కట్ చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యే, జడ్పి చైర్మన్‌లు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో అరవింద నగర్‌లో ఉన్న సియస్ఐ హోలీ ట్రినిటి చర్చ్‌లో సోమవారం రాత్రి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ్‌నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి) అనంతపురంపార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లాపరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, డిఆర్ఓ ఏ.మలోల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ్‌నారాయణశర్మ, జిల్లా కలెక్టర్ ఎఫ్ఏసి మాట్లాడుతూ.. సెమి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ప్రభుత్వ కార్యక్రమంలో సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశ్శారు. ఇరుగుపొరుగు వారిని ప్రేమతో చూడాలని, వారు తిరిగి ప్రేమను పంచుతారని, క్రిస్మస్‌ను ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఎంపి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యక్రమంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరుగుతోందన్నారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. అందరికీ సెమి క్రిస్మస్ శుభాకాంక్షలుతెలియజేశారు. శాంతికి, ప్రేమకు చిహ్నంగా ఏసుక్రీస్తు జన్మదినాన్ని క్రిస్మస్‌గా జరుపుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. గతంలో ఫాస్టర్లకి 5వేలు రూపాయల గౌరవ వేతనం ఇచ్చేవారని, దానిని 8 వేల రూపాయలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెంచారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కి, ఎంపి, ఎమ్మెల్యేకి శాలువాకప్పి సన్మానం చేశారు. అలాగే పాస్టర్‌లను, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డిని జిల్లా కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యే తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామిదాసు, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, ఆర్డిఓ కేశవనాయుడు, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, ఐ అండ్ పిఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, క్రిస్టియన్ మైనార్టీ డిపిఎం మధుసూధన్‌రెడ్డి, సియస్ఐ హోలీ ట్రినిటీ చర్చ్ ఫాదర్ బెన్హర్‌బాబు, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, తహశీల్దార్ హరికుమార్, పాస్టర్‌లు భాస్కర్; జాన్ సుధీర్; కృపాదాస్, జాన్ సుధాకర్, విజయరాజు, క్రిస్టియన్లు తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకేసులు మినహా అన్ని వినతులకు సరైన పరిష్కారం చూపాలి

- తప్పుడు ఎండార్స్‌మెంట్ ఇస్తే చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:

కోర్ట్ కేసులకు సంబంధించిన వినతులకు తప్ప మిగిలిన అన్ని వినతులకు సరైన పరిష్కారాన్ని చూపాలని, ప్రతి వినతికి నాణ్యమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారుఅర్జీదారు సంతృప్తి చెందినట్లు సమాధానం ఉండాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ ఓ విజయ సారధి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పలు భూ సమస్యలపై అత్యధికంగా ఫిర్యాదులు వచ్చుచున్నాయని తెలిపారు, అత్యధికంగా పెనుగొండ డివిజన్లో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని పరిష్కరించవలసిన బాధ్యత రెవిన్యూ సిబ్బందిపై ఉన్నదని హెచ్చరించారు. వినతులకు పరిష్కారం పంపే ముందు పిటిషనర్ తో మాట్లాడాలన్నారు. పని జరిగిన తర్వాతనే అర్జీ ను డిస్పోజ్ చేయాలనీ, తప్పుడు ఎండార్స్మెంట్ వేసినా, తప్పుడు ఫోన్ నెంబర్లను ఇచ్చినా , సంబంధం లేని సమాధానాలు ఇచ్చినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అర్జీ డిస్పోజ్ అయ్యేవరకూ పర్యవేక్షించడం చేస్తుందన్నారు. తప్పుడు సమాధానాలు ఇవ్వకుండా తనిఖీ చెయడం , తప్పుడు ఎండార్స్మెంట్ వేస్తే రీ ఓపెన్ చేసి తిరిగి ఆ శాఖ కు పంపడం , అర్జీదారు సంతృప్తి చెందేలా సమాధానాలు ఇవ్వడం లో సహకరించడం, సలహాలు ఇవ్వడం వంటి విధులు చేయాలన్నారు. ఆయా డివిజన్లలో అర్జీదారులకోసం ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అర్జీలను అందజేయడానికి వచ్చే వారి కోసం సోమవారం ప్రత్యేకంగా కుర్చీలను ఏర్పాటు చేసారు. అర్జీ దారులను గౌరవించాలని, వారికీ తాగు నీరు, కుర్చీలు , షెల్టర్ వంటివి సమకూర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేసించియున్నారని, సిఎం ఆదేశాల మేరకు అర్జీదరుల కోసం ప్రత్యేకంగా కుర్చీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రీ సర్వే, అన్ని మున్సిపాలిటీలలో రైతు బజార్లు ఏర్పాటు చేయుట, లోకాయుక్త కేసులు, ఎస్సీ ,ఎస్టీ , మహిళా కమిషన్ నుంచే వినతలు, సంబంధి పలు అంశాలపై సమీక్షించారు. అంతకు ముందు జె.సి మాట్లాడుతూ రీ ఓపెన్ కేసుల విషయంలో రీ ఓపెన్ అవడానికి గల కారణాలను రాయాలని తెలిపారు. రీ ఓపెన్ అయిన వాటికీ కూడా సంతృప్తి చెందని సమాధానాలు ఇస్తున్నారని, అధికారులు ఈ విషయం లో జాగ్రత్త గా వ్యవహరించాలని ఆదేశించారు.

అధికారులనుద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

ఎట్టకేలకు హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

దుప్పట్లు చూపుతున్న అనంతపురం ఎస్సీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ విద్యార్థినులు

విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి, వార్డెన్ నాగలక్ష్మి

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పంపిణీ చేయాల్సిన దుప్పట్లు (కార్పెట్,బెడ్‌షీట్)ను ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వలన సగం విద్యా సంవత్సరం ముగిసినా పంపిణీ చేయకపోవడంపై నవంబర్ 20న వార్త దినపత్రికలో చలి మొదలైంది.. .హాస్టల్స్ విద్యార్థులకు అందని దుప్పట్లు...! అనే శీర్షికతో కథనం ప్రచురి తం అయ్యింది. ఇందుకు ఆయా ఆయా సంక్షేమ శాఖల రాష్ట్ర ఉన్నతా ధికారులు స్పందించారు. అనంతపురం జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్‌లోని 5207 మంది విద్యార్థులకు గత నెల 23న కార్పెట్లు పంపిణీ చేశారు. నాలుగు రోజుల క్రితం జిల్లాకు వచ్చిన బెడ్‌షీట్లను సోమవారం ఏఎస్‌డబ్ల్యూవోల ద్వారా వార్డెన్లకు అందజేయడంతో వార్డెన్లు సాయంత్రం విద్యా ర్థులకు పంపిణీ చేశారు. కార్పెట్ పంపిణీ చేసిందే సగం విద్యా సంవత్సరం తర్వాత అయితే బెడ్‌షీట్ కూడా మరొ నెల తర్వాత పంపిణీ చేయడాన్ని చూస్తే ఉన్నతాధికారులు ఎంత నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక బీసీ హాస్టల్స్‌లోని అందరి విద్యార్థులకు గత నెల మొదట్లో బెడ్‌షీట్ మాత్రమే పంపిణీ చేశారు. వార్తలో కథనం రావడంతో దాదాపు 20 రోజులు తర్వాత విద్యార్థులకు కార్పెట్లు పంపిణీ చేశారు. అయితే ప్రస్తుతానికి ఎస్సీ, బీసీ హాస్టల్స్ విద్యార్థులకు దుప్పట్లు (బెడ్‌షీట్, కార్పెట్) అందడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు

నిరుపేదలకు స్థలం ఇవ్వాలని సిపిఐ ధర్నా

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నాయకులు.

కణేకల్లు, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థలం లేని నిరుపేదలందరికీ స్థలం కేటాయించాలని సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పట్టణ కార్యకర్తలు బషీర్, అన్నమయ్య లు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు పట్టణంలో వాసులకు రెండు సెంట్లు అలాగే పల్లెల వాసులకు అయితే మూడు సెంట్లు ఇస్తామని తెలుగుదేశాన పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలెక్షన్లో చెప్పారు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. నిరుపేదలకు తక్షణమే స్థలాలు మంజూరు చేయాలని తహసీల్దార్ పణికుమార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి బషీర్, అనిమేషు, సిపిఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ కాలభైరవ స్వామి అష్టమి పూజలు

కణేకల్లు, డిసెంబర్ 23 ప్రభాతవార్త:



ప్రత్యేక పూజల్లో కాలభైరవ

పట్టణంలోని శ్రీ కాలభైరవ స్వామి దేవాలయం లో అష్టమి పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ కాలభైరవ స్వామి దేవాలయంలో ఉదయం కాలభైరవ స్వామి కి శ్రీ కాలభైరవాష్టకం సందర్భంగా స్వామివారికి గంగపూజ, పంచామృత అభిశేకం మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు వేణు స్వామి తెలిపారు. ప్రాంగణమంతా పూలతో అలంకరించిన విధానం ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో శ్రీ కాలభైరవ దేవాలయ కమిటీ సభ్యులు ఆనంద్ రెడ్డి, నవీన్ రెడ్డి దేవాలయంలో పాల్గొని పూజలు ఘనంగా నిర్వహించారని ఆలయ అర్చకులు వేణు స్వామి, విజ్జి స్వామి తెలిపారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

హాజరు కానున్న ఎమ్మెల్యే

రాయదుర్గం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నేడు (మంగళవారం) ఉదయం 11:00 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్పర్సన్ పొరాళ్ళ శిల్ప సోమవారం ఓ ప్రకటణలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరు కానున్నట్లు తెలిపారు. కావున పట్టణంలోని వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కోఆప్షన్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

హీరేహాళ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి- ఏఐఎస్ఎఫ్

డి.హీరేహాళ్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిధులు కేటాయించి కళాశాల నిర్మాణం పనులు ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి పి.ఆంజినేయులు అన్నారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు విలేఖర్లతో మాట్లాడుతూ కళాశాలతో పాటు రెగ్యూలర్ అధ్యాపకులను నియమించాలన్నారు. టిడిపి ప్రభుత్వంలో మొదలైన డి.హీరేహాళ్ మండల ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఏఐఎస్ఎఫ్‌గా వివిధ రకాల ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు, రిలే నిరాహార దీక్షలు, ఉద్యమాలు చేసినా ప్రభుత్వాలకు నిమ్మకు నీరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. కనీసం ఏ అధికారి కూడా కళాశాలకు వచ్చి తనిఖీ చేయలేదన్నారు. మౌళిక సదుపాయాలు లేక విద్యార్థిని విద్యార్థులు తాగునీరు, గదులు లేక మండలంలో నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఇవేమీ స్థానిక నాయకులు కానీ, అధికారులకు కానీ కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. కళాశాల విద్యార్థులు దాదాపు 100 నుండి 150మంది దాకా ఉన్నా రెగ్యూలర్ అధ్యాపకులు లేకపోవడంతో సక్రమమైన విద్యకు విద్యార్థులు దూరమవుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డి.హీరేహాళ్ మండలం కర్ణాటక సరిహద్దులో గల ప్రాంతమని, విద్యను భలోపేతం చేయాల్సిన బాధ్యత విద్యాశాఖ అదికారులకు ఉందన్నారు. కానీ విద్యను నిర్వీర్యం చేసే విధంగా కనిపిస్తోందని, ఇప్పటికైనా కళాశాల సమస్యలు తీర్చి శాశ్వత భవనం ఏర్పాటు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును, చదువులను, ఆశయాలను ఉన్నతస్థాయికి ఎదిగేలా చదువును అందించే దిశగా చూడాలని ఏఐఎస్ఎఫ్‌గా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శశికుమార్, ఏఐఎస్ఎఫ్ డి.హీరేహాళ్ అధ్యక్షుడు సుదీప్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అభిషేక్, రాజు, పవన్, బాను తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న ఆలయ నిర్మాణం

రాయదుర్గం టౌన్ డిశంబర్ 23 (ప్రభాత వార్త)

పట్టణంలోని బిటిపి రోడ్డు అంబేద్కర్ నగర్ ఫస్ట్ క్రాస్ లో ఉన్న మైలార్ లింగ దేవస్థానం నిర్మాణ పూజలు జోరుగా సాగుతున్నాయి. గత నెల 11వ తారీఖున భూమి పూజలు నిర్వహించరు. ఇంతవరకు బేస్ మట్టం వరకు ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేశారు. తదనంతరం సోమవారం ఆలయ నిర్మాణ కార్యక్రమాలు జోరుగా ఊపందుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కులపెద్దలు సి వై మల్లేశప్ప, ఎం. ఆనంద్ ,చకారి కృష్ణ, ఉప్పు శ్రీనివాసులు, హెచ్. రామకృష్ణ, వన్నూరు స్వామి, తదితరులు మాట్లాడుతూ. గత నెల 11వ తారీఖున ఆలయ నిర్మాణానికి చేసిన భూమి పూజ కార్యక్రమంలో ఇంతవరకు బేస్ మట్టం లెవెల్ వరకు పూర్తి చేశామన్నారు. ప్రత్యేకంగా కర్ణాటక ప్రాంతంలోని నుంచి రాతిని తరలించుకుని ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. రాతి కట్టడంతో ఆలయ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. సుమారు 50 లక్షల పైగా శ్రీ మైలార లింగస్వామి నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. దాతలు, భక్తాదులు ఆలయ నిర్మాణానికి సహాయ,సహకారము అందించాల్సిందిగా కోరారు.

27న గురుకుల పాఠశాలలో జోనల్ స్పోర్ట్స్‌మీట్

లేపాక్షి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలోని ఎంజెపి గురుకుల పాఠశాలలో ఈ నెల 27, 28 తేదీల్లో జోనల్‌స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ సుందరరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పాఠశాల క్రీడామైదానం శుభ్రపరుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ స్పోర్ట్స్‌మీట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

గురుకుల పాఠశాల

మంత్రిని కలిసిన రమేష్ రెడ్డి

హిందూపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త

మంత్రి సత్య కుమార్ తో రమేష్ రెడ్డి, రవితేజ రెడ్డి

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ను సోమవారం ధర్మవరం పట్టణంలో హిందూపురం పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజ రెడ్డిలు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లి చేనేతలకు షెడ్లు, చేనేత పరికరాలు తదితర సమస్యలను పరిష్కరించాలని మంత్రిని రమేష్ రెడ్డి కోరారు

మారెక్క మృతదేహానికి నివాళులర్పించిన కన్వీనర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం డిసెంబర్ 23 ప్రభాతవార్త

మారెక్క మృతదేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మండలంలోని గుండిగానిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ఏసీ చంద్రన్న గారి అమ్మ మారెక్క అనారోగ్య కారణంతో మృతి చెందటంతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి ఆదేశాల మేరకు గుండిగానిపల్లి గ్రామానికి వెళ్లి మరెక్కా భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించిన బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు అనంతరం వారి కుటుంబ సభ్యుల్ని పరమార్శించి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కురుగొండ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ నీలస్వామి , మాజీ సర్పంచ్ మారెన్న, నాగిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శివలింగప్ప, డీలర్ కేశవర్ధన్ గౌడ్, ఐ టి డి పి ఛాంపియన్ బజ్జన్నగౌడ, బిటిపి కుడికాలువ టిసి మెంబర్ సురేష్, భీమరెడ్డి, తిప్పేస్వామి, రవీంద్ర, గిరీష్,అశోకు, నాగరాజు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు చేసేందుకు రెండు నెలలు అవుతుందా

- ట్రాన్స్‌కో సిబ్బందిపై రైతుల ఆగ్రహం

కనగానపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త

ట్రాన్స్ కో జేఈఈ జునైదుకు వినతి పత్రం ఇస్తున్న రైతులు

మండల కేంద్రంలోని విద్యుత్ స్టేషన్ వద్ద సోమవారం రైతులు ట్రాన్స్కో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి చెందిన మోహన్ అనే రైతు వ్యవసాయ పొలం లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ రెండు నెలల క్రితం కాలిపోయింది. ఇంకో రైతు సుబ్బరాయుడు వ్యవసాయ పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ 10 రోజుల క్రితం కాలిపోయాయి. ట్రాన్స్ కో సిబ్బంది సురేష్, నాగరాజు లు మరమ్మత్తుల కోసం ధర్మవరం కు తీసుకెళ్లారని ఇంతవరకు తిరిగి ట్రాన్స్ఫర్ ఇవ్వలేదని దీంతో పెట్టిన పంటలు ఎండిపోతున్నాయని ట్రాన్స్ఫారం మరమ్మత్తు కోసం డబ్బులు కూడా చెల్లించామని నిర్లక్ష్యం వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంచార్జ్ ఏఈ బాధిత రైతులకు న్యాయం చేస్తామని ఫోన్లో మాట్లాడి హామీ ఇవ్వడంతో రైతులు అనంతరం జూనియర్ ఇంజనీర్ జునైద్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పసల నాగరాజు రైతులు పూజారి నాగభూషణం, రాము బాధిత రైతులు మోహన్, సుబ్బరాయుడు రైతులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా డ్రైనేజి సమస్య

- దుర్వాసన, దోమలతో గ్రామస్తుల ఇబ్బందులు

- కానరాని పారిశుద్ధ్యపనులు

విడపనకల్లు, డిసెంబర్ 23 ప్రభాతవార్త

డ్రైనేజిలో పేరుకపోయిన చెత్తాచెదారం

మండలంలోని ఆర్.కొట్టాల గ్రామంలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మురుగుకాలువలు చెత్తాచెదారంతో పేరుకపోవడంతో మురుగునీరు ముందుకెళ్ల లేక రోడ్డుపైన ప్రవహిస్తోంది. దీంతో రోడ్డంతా మురుగునీటితో నిండి దుర్వాసన వెదజల్లుతోందని గ్రామస్తులు వాపోతున్నారు. కొన్ని నెలలుగా కాలువల్లో పేరుకపోయిన పూడిక తీయించకపోవడంతో కంపు కొడుతోంది. కాలువల్లో మురుగునీరు నిల్వ వుండిపోయింది. ఏటా వేసవిలో పూడిక తీసి వర్షాకాలానికి ముందుగా సిద్ధం చేయాలికానీ ఈ ఏడాది ఇంకా ఇలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో డ్రైనేజిల్లో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో దుర్వాసనతో పాటు దోమల ఉత్పత్తితో రాత్రివేళల్లో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. దోమల వల్ల విషజ్వరాల బారిన పడుతున్నామని అయినా గ్రామ సర్పంచు గానీ అధికారులు గానీ ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కనీసం బ్లీచింగ్ ఫౌడర్ కూడా చల్లించడంలేదని తెలుపుతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి డ్రైనేజిల్లో మురుగునీరు నిల్వ వుండకుండా వెళ్లే మార్గం దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కల్లూరులో రెవెన్యూ సదస్సు

లేపాక్షి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని కల్లూరు గ్రామంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు ఈ సదస్సులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ సదస్సులో ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందచేస్తే సమస్యలను త్వరిగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో పట్టాదారుపాసుపుస్తకం కోసం 2, క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం 4, ఆదాయ దృవీకరణ పత్రం కోసం 1, పట్టాదారుపాసుపుస్తకం రీప్లేస్మెంట్ కోసం 1, సర్వే కోసం 2 దరఖాస్తులు అందినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రమీలమ్మ, విఆర్ఒలు, అధిక సంఖ్యలో రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్

కంచిసముద్రంలో జ్యోతుల ఉత్సవం

లేపాక్షి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

జ్యోతులను ఊరేగింపుగా తీసుకొస్తున్న దృశ్యం

మండలంలోని కంచిసముద్రంలో శ్రీగొందవళి సద్గురు బ్రహ్మచైతన్యస్వామి ఆరాధన ఉత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. ఇందు లో భాగంగా సోమ వారం ఉదయం శ్రీగొందవళి ఆలయంలో స్వామివారి చిత్రపటానికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన జ్యోతులను గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు స్వామివారికి విశేషపూజలు నిర్వహించారు. అనంతరం భూతప్పగారి రామన్న జ్ఞాపకార్థం అతని కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సాయంత్రం ఆలయంలో భక్తజన సందోహం మధ్యన స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా రాత్రి 7 గంటల నుండి 9.30 గంటల వరకు శ్రీరామ శ్రీరామ గానామృతం భజన కీర్తనలను భక్తులు ఆలపించారు. అనంతరం సీతారాముల కళ్యాణం భక్తజన సందోహం నడుమ అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

గోల్డెన్ బెల్స్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గోల్డెన్ బెల్స్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన దృశ్యం

కళ్యాణదుర్గం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

పట్టణంలోని గోల్డెన్ బెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కావరణలో సోమవారం పాఠశాల ఫాదర్ జీన్స్ జేవియర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలు క్రీస్తు కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రైవేటు పాఠశాలల అధ్యక్షులు గాన భర్తీ రమేష్ బాబు మాట్లాడుతూ సర్వమత సామరస్యాన్ని విద్యార్థి దశ నుండి అలవర్చాలని సూచించారు. ఫాదర్ జీన్స్ జేవియర్ మాట్లాడుతూ క్రీస్తు జననం వల్ల లోకానికి వెలుగు వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

౨౦ రోజుల్లో వాహనాల బిల్లులను చలానా రూపంలో కట్టాలి

- ఎస్ఐ శివ

బెలుగుప్ప, డిసెంబర్ 23 ప్రభాతవార్త

ఎస్ఐ శివ

మండల కేంద్రంలో ఎస్ఐ శివ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇంతకు ముందు ఫలానాలను కట్టాల్సిన వారు 90 రోజుల్లో కట్టాలని లేనిచో బండిని సీజ్ చేస్తామని వాహన దారులకు హెచ్చరించారు. ఈ చలానా డబ్బును మీసేవా కేంద్రాలలో సైతం కట్టవచ్చని వాహణ దారులకు సూచించారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

బెలుగుప్ప, డిసెంబర్ 23 ప్రభాతవార్త

గణిత శాస్త్ర పితామహుడి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రం లో సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినో త్సవాన్ని నిర్వహిం చారు. ఆ పాఠశాల ప్రధాన కరస్పాండెం ట్ మారెన్న ఆధ్వ ర్యంలో ముఖ్య అతిథులుగా బెలుగుప్ప ఎస్ఐ శివ, విశ్రాంతి ఉపాధ్యా యుడు ఎస్.నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని, మన భారతదేశ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామనుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివ మాట్లాడుతూ.. తరగతి గదిలో విద్యార్థులకు గణితమంటే భయం పోగొట్టాలని, విద్యార్థులకు ఉపాధ్యాయు లు సరళంగా గణితాన్ని బోదించాలని తెలిపారు. శ్రీనివాసరామానుజన్ గురించి విద్యార్థులకు తెలిపారు. అందులో భాగంగా శ్రీనివాసరామానుజన్ మ్యాథ్స్ సింబల్స్‌ను టూడి, త్రీడీ, స్క్వేర్ రూట్, ట్రయాంగిల్స్ లాంటివి తయారుచేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నాగభూషణ, చిన్నతిప్పయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బెస్తరపల్లి వైసిపి సీనియర్ నాయకుడు బిటి రామధాసు మృతి

కుందుర్పి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న వైకాపా నాయకులు

అనంతపురం జిల్లాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైఎసిపి సీనియర్‌నేత బెస్తరపల్లి బిటి.రామదాసు గుండెకు సంబంధించిన చికిత్స వికటించడం వలన మృతిచెందారు. విషయం తెలుసుకున్న కుందుర్పి మండలం వైసిపి మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, జడ్పిటిసి సభ్యులు రాధాస్వామి, సీనియర్ నాయకులు ఎస్‌కె సుదర్శన్‌రెడ్డి, ఎంపిపి కమలనాగరాజు, వైస్ ఎంపిపి బీమ్‌రెడ్డి, కుందుర్పి సర్పంచు, మారుతేశ్వరి రామూర్తి, మాజీ జడ్పిటిసి వీరన్న, రాజ్‌గోపాల్, మాజీ డైరెక్టర్ పాలాక్షి, కుందుర్పి ఎంపిటిసి హనుమంతరాయుడు, వైసిపి సీనియర్ నాయకులు భీమప్ప, గోపాల్ (గౌరీశ్రీ) అంజి (కదరంపల్లి) రామాంజి(కరిగానిపల్లి), నాగభూషణ, బెస్తరపల్లి గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబానికి ఎలా వేల్లవేళలా వైసిపి అండగా ఉంటుందన్నారు.

బెరాక ప్రార్థన మందిరంలో సపోజ్ క్రిస్మస్ వేడుకలు

కంబదూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త

వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

కంబదూరు బెరాక ప్రార్థన మందిరంలో చర్చి పెద్దలు ఆనందరాజు ఆధ్వర్యంలో సోమవారం సపోజ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసంగికులు ముఖ్య అతిథిగా విచ్చేసిన రెవరెన్ విల్సన్ జాషువా క్రిస్మస్ అధ్యక్షతన గూర్చి భక్తులకు వివరించారు. అనంతరం వారు పేద ప్రజలకు బట్టలు పంపిణీ చేశారు. 25న క్రిస్మస్ వేడుకలు బేరాక ప్రార్థన మందిరంలో వైభవంగా నిర్వహించబడుతాయని తెలియజేశారు.

డ్వాక్రా సంఘాల బలోపేతం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ధర్మవరం వెలుగు ఏసీ ఎంకే సత్యనారాయణ

మాట్లాడుతున్న వెలుగు ఏసీ ఎంకే సత్యనారాయణ

కనగానపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు సోమవారం గ్రామ సంఘం లీడర్లు అలాగే ఆనిమేటర్లు అలాగే డ్వాక్రా సంఘాల లీడర్లతో ధర్మవరం ఏరియా కోఆర్డినేటర్ ఎంకే సత్యనారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంకే సత్యనారాయణ మాట్లాడుతూ సంఘాల పనితీరు మెరుగుపడాలని లోన్ రికవరీ పైన అలాగే పొదుపు పైన ప్రతి ఒక్కరు శ్రద్ధ కనబరచాలని మీరందరూ ఖచ్చితంగా పనిచేస్తే డ్వాక్రా సంఘాలు మెరుగుపడి వారి జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం హేమలత, మండల సమైక్య సంఘం అధ్యక్షురాలు అనిత , ఉపాధ్యక్షురాలు ధనలక్ష్మి, వెలుగు సీసీలు, యానిమేటర్లు, డ్వాక్రా సంఘాల లీడర్లు ,తదితరులు పాల్గొన్నారు.

నీటి గుంతలో పడి కాడెద్దులు మృతి

- బాధిత రైతుకి 10,000 ఆర్థిక సాయం చేసిన సోమశేఖర్ రెడ్డి

కొత్తచెరువు డిసెంబర్ 23 ప్రభాతవార్త

పక్కిరప్పకి ఆర్థిక సహాయం అందజేస్తున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

బుక్కపట్నం మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో సోమవారం రైతు పక్కిరప్ప కి చెందిన కాడి ఎద్దులు (రెండు ఎద్దులు) నీటి గుంతలో పడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలపారుఆ రైతు తనకున్న పొలంను నమ్ముకొని వ్యవసాయం పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు ఈ క్రమంలో ఆ రైతుకు చెందిన రెండుఎద్దులు మృతి చెందడంతో. ఆ రైతు దిక్కుతోచని పరిస్థితులు నెలకొన్నాయి .దాదాపు ఆ ఎద్దులు లక్ష రూపాయలు పైనే విలువ చేస్తే చేస్తాయి కాడి ఎద్దులు మృతి చెందిన విషయం గ్రామస్తులు , ద్వారా తెలుసుకున్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర సీఈసీ సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి బాధిత రైతు పక్కిరప్ప కు పరామర్శించి మనోధైరం కల్పించి ఎద్దులు మృతి చెందిన ఘటన వివరాలు అడిగి తెలుసుకుని అనంతరం తక్షణ సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఆ కుటుంబ సభ్యులు ఆయనకి ఎంతో రుణపడి ఉంటామన్నారు.

మర్యాద పూర్వకంగా మంత్రిని కలిసిన పద్మశాలి నూతన కమిటీ

ధర్మవరం రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

ఇటీవల నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీబహుత్తమ పద్మశాలి అధ్యక్ష ఉపాధ్యక్షులతోపాటు కమిటీ సభ్యులు సోమవారం రాష్ట్ర వైద్య, విద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మంత్రిని గజమాలతో సత్కరించారు. మంత్రి నూతన కమిటీని అభినందిస్తూ ఆప్యాయంగా పలకరించారు. పలు అంశాలు సంఘం కమిటీ సభ్యులు మంత్రికి తెలియపరచగా పద్మశాలియ సంక్షేమం కోసం ఎన్డీయే ప్రభుత్వం తమ వంతు కృషి చేస్తుందని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, పుత్తరుద్రయ్య, జింక నాగభూషణం, బాలకుళ్లాయప్ప, బహుత్తమ పద్మశాలియ కుల బాంధవులు పాల్గొన్నారు.

మినీ మహాసభకు ఆరోగ్య శాఖ మంత్రిని ఆహ్వానించిన ఏపియూడబ్ల్యూజే జిల్లా నాయకులు

- జనవరి 12 జరుగు మహా సభకు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు హాజరు

ధర్మవరం రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

నూతన సంవత్సరంలో ఏపియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో పాత్రికేయుల సమస్యలపై నిర్వహించు మహాసభకు జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ధర్మవరం శాసనసభ్యులు, వైద్య విద్య ఆరోగ్యశాఖమంత్రిని సోమవారం బిజెపి కార్యాలయంలో ఆయననుకలిసి ఆహ్వానించారు.ఆయన సానుకూలంగా స్పందించడం పట్ల పాత్రికేయులు హర్షం వ్యక్తంచేశారు. ఈమహాసభఏర్పాట్లకు మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ హరీష్‌బాబు సహాయసహకారాలు అందిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్‌తోపాటు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా మంత్రి సవితమ్మ, ఎంపి పార్థసారధితోపాటు పలువురుజిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొననున్నట్లు ఏపియడబ్ల్యూజే నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమ

03ATP23_03ATP23.qxd 23-12-2024 PM 11:21 Page 1

శ్రీ చైతన్య పాఠశాలలో అట్టహాసంగా జాతీయ రైతుల దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

కోర్టరోడ్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం శ్రీ చైతన్య పాఠశాల ఎజిఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. సుబ్బారెడ్డి విద్యార్థులను ఉద్దేశిం చి మాట్లాడుతూ.. భారతదేశపు ఐదవ ప్రధానమంత్రి చౌదరి చరణ్‌సింగ్ పుట్టినరోజునే మనము జాతీయ రైతు దినోత్సవంగా జరుపుకుంటాము ఎందుకంటే ఆయన భారతదేశపు రైతుల విజేతగా గుర్తింపు పొందాడు ఆయన చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దం కొలుదారే విధానము అమలులోకి వచ్చింది. రైతుల గురించి వ్యవసాయ రంగం గురించి అంతగా ఆలోచించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఏకైక ప్రధాని చరణ్ సింగ్ కాబట్టి మన దేశానికి వెన్నముఖ రైతు మాత్రమే రైతు లేకపోతే వ్యవసాయానికి మనుగడే లేదు. ప్రకృతి వైపరీత్యా లైన తుఫాను, వరదల వాటి వల్ల ఎంతటి విపత్తు వచ్చినప్పటికీ రైతు తన మనోధైర్యాన్ని కోల్పోకుండా తిరిగి యధాతథంగా మనకు ఆహారాన్ని అందించగలుగుతున్నారు. అనంతరం ఏజిఎం సుబ్బారెడ్డి అతిథులుగా విచ్చే సిన కొంత మంది రైతులను శాలువాలతో సన్మానించారు. వారు సేంద్రీయ వ్యవసాయాన్ని గురించి, సహజ వనరులతో వ్యవసాయం చేయడం వల్ల భూములకు సారం తోపాటు వారు పండించే ఆహార పదార్థాలు కూడా ఎట వంటి హాని ఉండదు అని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయం వల్ల ఉపయోగాలే తప్ ఎటువంటి నష్టం ఉండదని తెలిపారు. ఈ సందర్భంగా విచ్చేసిన రైతులు ఏజిఎం సుబ్బారెడ్డికి ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో ప్రిన్సిపల్ తబస్సుం ఏఓ గోపాల్ డీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్ అకాడమీ కోఆర్డినేటర్ ఇర్షాద్ ప్రైమరీ ఇన్‌చార్జ్ భారతి పాల్గొన్నారు.

జాతీయ రైతు దినోత్సవం ప్రారంభి స్తున్న శ్రీ చైతన్య పాఠశాల ఎజిఎం సుబ్బారెడ్డి

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాపై కేసు నమోదు చేయాలి

- జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజా సంఘాలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

భారతరాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి కోరారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీకి ఎస్సీ, ఎస్టీ మైనార్టీప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై వెంటనే కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సాక్షాత్తు పార్లమెంట్ సభలోనే రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్‌ను హేళన చేసి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్ర మంలో మాల మహానాడు ఓబుళేసు, కాంగ్రెస్ పార్టీ ఇమామ్, ఎస్సీ, ఎస్టీ, రైతు పోరం బాల పెద్దన్న, ఐఎంఎం బాషా, ఫైట్ ఫర్ రైట్స్ కేపి రాజు, సమతా సైనిక్ దళ్‌ను గురించి శ్రీనివాసులు, ఏరుకుల ప్రజా సంఘాల సంక్షేమ సంఘం ఉమామహేశ్వ రి, పిహెచ్ పిఎస్ మాధవ్, ఓబుళరాజు, రామకృష్ణ, కేశవ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

.రైతు పోరాటంపై ఆణిచివేతను ఆపండి

- జైల్లో ఉన్న రైతులందరినీ తక్షణమే విడుదల చేయాలి - జాతీయ వ్యవసాయ మార్కెట్ ప్రైవేటీకరణ చేసేందుకు తీసుకొచ్చిన జీవోని తగలబెట్టిన రైతు సంఘం నేతలు

అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో

జాతీయ వ్యవసాయ మార్కెట్‌ప్రైవేటీకరణ చేయడానికి తీసుకొచ్చిన జీవోను తగలబెట్టిన రైతు సంఘం నాయకులు. రైతు మార్కెట్ ప్రైవేటీకరణ చేసే విధానాన్ని ఉప సంహరించుకోవాలని దేశ వ్యాప్తంగా జరిగిన నిరసనలో భాగంగా ఈ రోజు అనంతపురం టవర్ క్లాక్ దగ్గర రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆ కాపీలను దగ్ధం చేయడం జరిగింది. కృష్ణ కళామందిర్ నుంచి క్లాక్ టవర్ వరకు ర్యాలీ నిర్వహించి క్లాక్ టవర్ మ ఉందు జీవో కాపీలను తగలబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని, మూడు నల్ల చట్టాలు రద్దు చేస్తామని హామీ ఇచ్చిన మోదీ, దాన్ని అమలు చేయకుండా దొడ్డిదారిన జాతీయ మార్కెట్ విధానాన్ని తీసుకొచ్చి రైతులను మోసం చేసిందని దుయ్యబట్టారు. అన్నం పెట్టే రైతును అరెస్టు చేస్తే.. గడ్డి తింటారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, నాగరాజు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు రామకృ ష్ణ, లలితమ్మ, జిల్లా కౌలు రైతుల సంఘం నాయకులు రామాంజినేయుల, రామకృష్ణ, పండ్ల తోటలు రైతు శివారెడ్డి, రైతు సంఘం నాయకులు చలపలి, మనీలా వెంకటరాముడు, బుల్లే నాగేష్, రాయుడు, కృష్ణ,యేసు రత్నం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ దివస్ వేడుకలు జరుపుతున్న దృశ్యం

శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా జరిగింది : రైతుల దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

హౌసింగ్ బోర్డులో గల శ్రీ చైతన్య స్కూల్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఏజిఎం సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతు దేశానికి వెన్నెముఖ లాంటి వాడు మనం తినే ఆహారా న్ని పండించేవాడు. మన దేశంలో ఎక్కువగా పని చేసే వృత్తిలో వ్యవసాయం మొదటిది. ్రంతులు దేశానికి చాలా ముక్యం, రైతులు దేశానికి అవసరం అయినప్పటికీ వారికి సరైన జీవనం లేదు, గ్రామాల్లో నివసించే ప్రజలు ఎక్కువగా వ్యవసాయం చేస్తారు. రైతులను భారతదేశంలో అన్నదాత అని కూడా అంటారని తెలియజేశ్శారు. అనంతరం కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రన్సిపాల్ సమీనా ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ షమీనా, అకాడమి కోఆర్డినేటర్ రాధాకృష్ణ, డీన్ సత్యనారాయణ, చంద్రమోహన్, ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కేక్‌ను కట్ చేస్తున్న ఏజీఎం సుబ్బారెడ్డి

జిల్లాస్థాయి అబాకస్ పోటీలలో ఎన్ఆర్ విద్యార్థుల ప్రతిభ

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

బహుమతి అందుకుంటున్న విద్యార్థిని

శింగనమల, డిసెంబర్ 23 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని విశ్వం ఎడ్విటెక్ సంస్థ జోనల్ మేనేజర్ శివాంజినేయులు ట్రైనర్ హెడ్ ఆంజినేయులు,ట్రైనర్ కబీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అబాకస్ పోటీల్లో శింగనమల,ఏఎన్ఆర్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు గొప్ప ప్రతిభను ప్రదర్శించారు. స్టార్ జూనియర్స్ విభాగంలో రెండవ తరగతి విద్యార్థిని బి.భాగ్యోదయకు జిల్లాస్థాయిలో మొదటి బహుమతి, స్టార్ సీనియర్స్ విజ్యువలైజేషన్స్ విభాగంలో 5వ తరగతి విద్యార్థి బి.రవివరుణ్‌కు జిల్లాస్థాయిలో మొదటి బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా పాఠ శాల యాజమాన్యం పిల్లల తల్లిదండ్రులు అభినందించి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మినర్వా పాఠశాలలో కిసాన్ దివస్ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త

.స్థానిక అశోక్ నగర్‌లోని మినర్వా పాఠశాలలో మాజీ ప్రధాని చరణ్ సింగ్‌చౌదరి జన్మదినాన్ని పురస్కరించుకొని కిసాన్ దివస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీభాస ్కరరెడ్డి మాట్లాడుతూ.. వెన్నము ఖ లేని శరీరం జీవచ్ఛవం ఎలాగో రైతు అభివృద్ధి లేని దేశంలో అభి.వృద్ధి శూక్లం. తినేటప్పుడు పిల్లలు ఆహా రాన్ని పడేయరాదని, వృథా చేయరాదని మనం తినే ఆహారాన్ని రైతులు రక్తాన్ని చెమటలుగా చేసి, అహర్నిశలు కష్టపడి పండిస్తారు, అలా ంటి ఆహారాన్ని చిన్న చూపు చూసి వృథాగా పనిచేయరాదని, చెప్తూ చరణ్ సింగ్ జీవితాన్ని, వారి సంస్కరణలు కూడా తెలియజేశారు. ఈకార్యక్రమంలో పిల్లలు రకరకాల రైతు ల వేషధారణలతో, రైతుల పనిముట్ల ప్రదర్శన నిర్వహించారు. రైతు బతుకు పేరు విద్యార్థులు ప్రదర్శించిన నాటకం అందరిని మంత్రముగ్ధులను చేసి, రైతు విలువలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కిసాన్ దివస్ వేడుకలు జరుపుతున్న దృశ్యం

విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన మాజీ జెడ్పీటిసి మేకల వేణుగోపాల్.

అనంతపురం రూరల్, డిసెంబర్23ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీ ఎన్ఆర్ కాలనీకి చెందిని పేద విద్యార్థి అన్వర్ వలి ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో రెండవ సంవత్సరం డిగ్రీ చదువుతూ క్రీడాల్లో రాణించడం జరుగుతుంది. అన్వర్ వలి ఒరిస్సాలో జరిగే ఆల్ ఇండియా నేషనల్ అథ్లెటిక్స్ 200 మీటర్స్ పోటీలో పాల్గొన్న విద్యార్థి అన్వర్‌వలిని రూరల్ మండల మాజీ జెడ్పీటిసి మేకల వేణుగోపాల్ ప్రోత్సహిస్తు అన్వర్‌వలికి రూ.10 వేలు ఆర్థిక సహయంను అందజేసి క్రీడాలో ఇంక బాగా రాణించి తల్లిదండ్రులక ు,గ్రామానికి, కళాశాలకు,రూరల్ మండలానికి మంచి పేరు తీసుకరావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థికి ఆర్థిక సహయం అందిస్తున్న మాజీ జెడ్పీటిసి మేకల వేణుగోపాల్.

నాయీబ్రహ్మణ కాలనీ ప్రజలకు ఇంటీ గుత్తలు అందిస్తాం. కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ I పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా.

అనంతపురం రూరల్, డిసెంబర్23ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి పంచాయితీ పరిధీలో గల నాయీబ్ర హ్మణ కాలనీ ప్రజలకు ఇంటీ గుత్తలు అందిస్తామని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా తెలిపారు. సోమవారం గ్రామ సచివాలయంలో కార్యదర్శి యు.హిదయతుల్లాకు నాయీబ్రహ్మణ కాలనీ ప్రజలు ఇంటీ గుత్తలు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజ ేశారు.ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ కాలనీలో గల అన్ని ఇంటీ పట్టాలు, ఆధార్ కార్డులు అందిస్తే వాటీని ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుక పోయి ఆ ఇంటీ పట్టాలను తహశీల్దార్ కార్యాలయానికి పంపిణీ ఇంటీ పటా లు అన్ని కార్యాలయా రికార్డులో ఉన్నాయా లేదా అని విచారణ చేసి కాలనీ లో ఇంటీ పట్టాలు అన్ని తహశీల్దార్ కార్యాలయా రికార్డులో ఉంటే తప్ప కుండా ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలతో ఆ ఇళ్లకు ఇంటీ గుత్తలు అందజేస్తామని కాలనీ ప్రజలకు ఆయన తెలియజేశారు. ఇప్పటీకే మీ నాయీబ్రహణ కాలనీలో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కార్యదర్శి యు.హిదయతుల్లాకు వినతి పత్రం అందజేస్తున్న నాయీబ్రహ్మణ కాలనీ ప్రజలు.

27న నూతన గృహ ప్రవేశానికి రావాలని మంత్రి సత్యకుమార్‌ను ఆహ్వానించిన పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి

అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగర శివారు ప్రాంతంలో నతూనంగానిర్మించిన గృహ ప్రవేశానికి ఈ నెల 27న విచ్చేయాలని పుట్టపర్తి నియోకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనంతరం రామ్ నగర్ బిజెపి అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఉన్న మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 27న శుక్రవారం నూతన గృహ ప్రవేశానికి రావాలని ఆహ్వానించారు. అలాగే అనంతపురం బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని కూడా గృహ ప్రవేశానికి ఆహ్వానించారు. తప్పకుండా హాజరవుతామని వారు తెలిపారు.

హెచ్ఎం నిర్లక్ష్య కారణంగానే జవాబు పత్రాలు దగ్ధం

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 23, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని స్టాఫ్ రూంలోని జవాబు పత్రాలు దగ్ధం కావడానికి హెచ్ఎం నిర్లక్ష్యమే కారణం అని పేర్కొంటూ రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్‌లో తహశీల్దార్ అనంతాచారికి ఆర్జీ ఇచ్చారు. విద్యకు సంబంధించిన సమచారం మొత్తం పాఠశాల రికార్డులలో నమోదై ఉంటుదని, అలాంటి రికార్డులకు భద్రత లేకుండా సదరు హెచ్ఎం, వాచ్‌మెన్ నిర్లక్ష్యం కారణంగానే దగ్ధమైనట్లు ప్రజలు, పలు ప్రజాసంఘాలు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారన్నారు. కావున సమగ్ర విచారణ జరిపించి ఈ ఘటనకు కారకులైన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని తహశీల్దార్‌ని కోరినట్లు ఆ పార్టీ పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి మున్నా, రైతు సంఘం నాయకులు రామచంద్రలు వెల్లడించారు. ఈ విషయమై హెచ్ఎంను వివరణ కోరేందుకు ప్రభాతవార్త విలేకరి ఫోన్‌లో సంప్రదించగా హెచ్ఎం స్పందించలేదు.



తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న ఆర్సీపి నాయకులు

ప్రజల వినతులకు సరైన పరిష్కారం చూపండి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి (కలెక్టరేట్), డిసెంబర్ 23, ప్రభావార్త

ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చే వినతులకు సరైన పరిష్కారం చూపాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డిపిఓ సమంత, డిఆర్‌డి ఏపిడి నరసయ్య, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదులు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య తను ఇస్తుందని, జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై స్వీకరించిన అర్జీలను ఆయా శాఖల యొక్క సమస్య పూర్తిగా తెలుసుకుని నాణ్యతతో అర్జీదారుడుని సంతృప్తి పరచడమే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్) లక్ష్యమన్నారు. దరఖాస్తుదారుడుకి మీ సమస్యను పరిష్కరించడం జరిగిందని ఫోను ద్వారా మెసేజ్ అందజేయాలని తెలిపారు. మీ సమస్యను ఫలానా రూల్స్ ప్రకారం తిరస్కరించడం జరిగింది అని కూడా తెలపాలని అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా ప్రజలు వివిధ సమస్యలతో కూడిన మొత్తం 246 అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ఐపి పిడి సుదర్శన్, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మావతమ్మ, ల్యాండ్ సర్వే ఎడి విజయశాంతి భాయ్ , ఎల్‌డిఎం రమణ కుమార్, ఉద్యాన వన శాఖ చంద్రశేఖర్, మత్స్య శాఖ చంద్రశేఖర్ రెడ్డి, సాంఘి క సం క్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్సి ఈ మల్లికార్జునప్ప, డిఎం అండ్ హెచ్ఓ మంజు వాణి, ఐసిడిఎస్ అధికా రి, వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జెడి శుభ దాస్, డిసి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, డీఈఓ క్రిష్టప్ప, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ అశ్వర్థనాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఎస్ఈ పిఆర్ మురళి మోహన్, క్రీడా సాధికార సంస్థ అధికారి ఉదయ భాస్కర్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఆర్ అండ్ బి ఎస్ఈ సంజీవయ్య, ఆర్టీసీ జిఎం రవిచంద్ర, డ్వామా పిడి విజయేంద్ర ప్రసాద్, సివిల్ సప్లై అధికారి వంశీకృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఎస్ఇ మురళీ మోహన్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరికిషన్, కదిరి ఆర్టీవో వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి సూపరింటెండెంట్ ఇంజనీర్ సంజీవయ్య, బిసి సంక్షేమ వసతి గృహ అధికారి నిర్మల, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, ఎపిఐఐసి సోనీ సహా య, జిల్లా రిజిస్టర్, జిల్లా కోపరేట్ అధికారి నాయక్, గ్రామ వార్డు సచివా లయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్ ఏపీ మార్క పేడ్ అధికారి గీత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్నజిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్

విషాదంగా మారిన హెడ్మాస్టర్ ఆత్మహత్య

- స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టి నష్టపోయారు - స్నేహితులు మోసం చేశారని ఫిర్యాదు

అనంతపురం, డిసెంబర్ 23, (ప్రభాతవార్త బ్యూరో)

తక్కువ కాలంలో సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు స్టాక్ మార్కెట్ వైపు యువకులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు ఎగబడుతూ తీవ్రంగా నష్టపోతున్నారు. అప్పులు చేసి స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టి ఎక్కువ శాతం మంది నష్టపోతు అప్పుల ఊబిలో కురుకు పోతున్నారు . చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.. అందుకు ఉదాహరణ అనంతపురం జిల్లాకూడేరు మండలం కమ్మూరులో అప్పుల బాధ తాలలేక హెడ్మాస్టర్ భాస్కర్ రాజు(57) ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. కూడేరు మండలం బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న అగ్రిగోల్డ్ వెంచర్ సమీపంలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియ వచ్చింది. డి. హీరె హాల్ మండలంలో ఒక ప్రభుత్వ పాఠశాలలో హెడ్మాస్టర్ గా పనిచేసే భాస్కర్ రాజు ఆత్మహత్య చేసుకోవడం ఉద్యోగుల్లో ముఖ్యంగా ఉపాధ్యాయుల్లో చర్చనీయాంశంగా మారింది. స్టాక్‌మార్కెట్‌లో నష్టపోయిన భాస్కర్‌రాజు. సుమారు రూ. 60 లక్షలు అప్పు చేసినట్లు తెలుస్తోంది. స్నేహితులు మోసం చేశారంటూ మనస్తాపంతో పురుగుల మందు తాగినట్లు భాస్కర్ రాజు ఒక స్నేహితునికి ఫోన్ ద్వారా తెలియజే సినట్లు తెలియ వచ్చింది.. శ్రీనివాసులు, నరేష్ అనేవారు తనను మోసం చేశారని, పెట్టుబడులు పెట్టించి ఇబ్బందులు గురి చేశారని, బ్యాంకులో తెచ్చిన రుణాలకు వడ్డీలు కట్టలేక భాస్క ర్ రాజు ఇబ్బంది పడినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..

ఆత్మహత్య చేసుకున్న హెడ్మాస్టర్ భాస్కర్ రాజు

మహారాష్ట్ర 420 పరుగులకు ఆల్ అవుట్

- మహారాష్ట్ర బ్యాట్స్‌మెన్ సుశ్రుత్ సావంత్ అద్భుత సెంచరీ

- 34 ఓవర్లులో 3 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసిన ఆంధ్రా జట్టు

అనంతపురం, డిసెంబర్ 23(ప్రభాత వార్త బ్యూరో)

బీసీసీఐ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో నిర్వహిస్తున్న అండర్ - 19 కూచ్ బెహర్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో భాగంగా రెండో రోజైన సోమవారం బ్యాటింగ్ బడిలో దిగిన మహారాష్ట్ర జట్టు గడిచిన 143.4 ఓవర్లలో 420 పరుగులు చేసి అల్ అవుట్ అయ్యింది. మిడిల్ ఆర్డర్ దిగిన సుశ్రుత్ సావంత్ 372 బంతుల్లో 18 ఫోర్లుతో 130 పరుగులు చేసి సెంచేరి పూర్తి చేసి వికెట్ కోల్పోయాడు. దీనితో రెండో రోజు జరిగిన మ్యాచ్లో మహారాష్ట్ర జట్టు గడిచిన 143.4 ఓవర్లలో 420 పరుగులు చేసి అల్ అవుట్ అయ్యింది. తర్వాత బౌలింగ్ బరిలో దిగిన ఆంధ్ర జట్టు బౌలర్ ఎం యువన్, ఆదిత్య రెడ్డిలు తలొక మూ డు వికెట్లు తీసుకున్నారు. ఎన్ రాజేష్ రెండు వికెట్లు కైవసం చేసుకోగా బి యశ్వంత్, ఎ. ఎన్. వి లో హి త్ తలొక వికె ట్లు కైవసం చేసుకున్నారు. భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆంధ్రా జట్టు అంతగా రాణించలేకపోయింది. కేవలం 34 ఓవర్లులో 3 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసిన పరిస్థితి నెలకొంది. వరుణ్ సాత్విక్ 33 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు, లోహిత్ లక్ష్మినారాయణ 28 పరుగులు చేశారు.

ఆట దృశ్యం

132లు చేసిన సూరత్ సవంత్

ఆర్ఎంపీ వ్యవస్థపై అధికారులకు ఎందుకంత ప్రేమ..?

దనార్జనే ధ్యేయంగా ఇష్టారాజ్యంగా ఆర్ఎంపీల చికిత్సలు

ఎద్దులపల్లిలో ఆర్ఎంపీ వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందిన సంఘటనపై చర్యలు శూన్యం

పామిడి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

దనార్జనే ధ్యేయంగా ఇష్టారాజ్యంగా చికిత్సలు అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ఎంపీ వ్యవస్థపై అధికారులకు ఎందుకంత ప్రేమ అన్నది అంతుపట్టని విధంగా తయారైందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రథమ చికిత్సను మాత్రమే అందించాల్సిన ఆర్ఎంపీలు సర్వరోగాలకు వైద్యసేవలను అందిస్తున్నప్పటికీ నివారించాల్సిన సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఎద్దులపల్లిలోని ఆర్ఎంపీ వైద్యుడి వైద్యం వికటించి ఒకరు మృత్యువాత పడిన సంఘటన మరువకముందే శనివారం మరో ఆర్ఎంపీ వైద్యుడి వైద్యం వికటించి పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యంలో వ్యక్తి మృత్యువాత పడటం అధికారులు పట్టించుకోకపోవటం వారి నిర్లక్ష్యం పరాకాష్టకు చేరిందన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. గతంలోనూ పట్టణంలోని ప్రథమ చికిత్స కేంద్రంలో ఆర్ఎంపీ వైద్యుడు సూదిమందు వేసి అవగాహణరాహిత్యంతో వైద్యసేవలందిచటం కారణంగా ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు పలుమార్లు ఆర్ఎంపీలతో సమావేశమై ప్రథమ చికిత్స కేంద్రాల్లో కేవలం ప్రథమ చికిత్సను మాత్రమే అందించాలని సూదిమందు, సెలైన్ బాటిల్ చికిత్స చేయరాదని ఆదేశిస్తూ చేతులు దులుపుకుంటున్నారే కానీ ప్రథమ చికిత్స కేంద్రాల్లో ఆర్ఎంపీలు కార్పోరేట్ వైద్యాన్ని తలదన్నే విధంగా మోతాదుకు మించిన డ్రగ్స్‌ను రోగులపై ప్రయోగిస్తున్నప్పటికీ పట్టించుకున్న దాఖాలాలు లేదన్నది జగమెరిగిన సత్యం. సమాజం వైద్య వృత్తిని దైవంతో సమానంగా భావిస్తుండగా కొందరు ఆర్ఎంపీ వైద్యులు వృత్తి ధర్మాన్ని మరిచి దనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ రోగుల నమ్మకాన్ని సొమ్ము చేసుకుంటున్న నేపద్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి ఎద్దులపల్లిలో ఆర్ఎంపీ

04ATP23_04ATP23.qxd 23-12-2024 PM 10:55 Page 1

పలు రైళ్లను దుర్గం రైల్వేస్టేషన్ లో ఆపాలి

ఆగిపోయిన వంతెనలను పూర్తిచేయండి - రైల్వే కేంద్ర సహాయ మంత్రికి కాలవ వినతి

రాయదుర్గం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:
రాయదుర్గం నియేజకవర్గంలో ఉన్న రైల్వేకు సంబంధించిన వివిధ మసన్యలను పరిష్కరించాని రైల్వే సహాయ మంత్రి వి.సోమన్నను ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు. సోమవారం ఉదయం తుమకూరులోని మంత్రి క్యాంపు కార్యలయంలో సోమన్నను కలిసి కాలవ ఆయనకు వినతి పత్రాలు సమర్పించారు. ప్రధానంగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో రాయదుర్గం పట్టణంలో అనంత పురం-కణేకల్లు రహదార్లపైన రెండు రైల్వే వంతెనల పనులు ప్రారంభించిన విషయాన్ని ఆయనకు గుర్తు చేశారు. ప్రస్తుతం అవి అసంపూర్ణంగా ఉన్నాయన్నారు. రాయదుర్గం నుంచి అనంతపురం, కణేకల్లు మార్గాల్లో నిలిచిపోయిన వంతెనలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. రాయదుర్గం నుండి బళ్లారికి నిత్యం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని, చదం సమీపంలోని రైల్వే గేటు వద్ద నూతన వంతెన నిర్మాణం అవసరం ఉందన్నారు. దీని వల్ల ఆ మార్గంలో రాకపోకలు నిరంతరాయంగా సాగేదానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాగే మరో ముఖ్యమైన రాయదుర్గం-గుమ్మఘట్ట రహదారిలో పట్టణ శివారుల్లో మరో వంతెనను నిర్మించాలని కాలవ కోరారు. అత్యంత వెనుకబడిన రాయదుర్గం నియోజ కవర్గం లో వేలాది కుటుంబాలు గార్మెంట్స్ పరిశ్రమపై ఆధారపడి జీవిసు న్నారు. ఇక్కడ తయారు అవుతున్న రెడిమేడ్ దుస్తులు దేశ వ్యాప్తంగా ఎగుమతి అవుతున్నాయన్నారు. గార్మెంట్ రంగ పురోగా భివృద్ధికి ఎగుమతుల్లో వేగం పెరిగేలా ఈ ప్రాంతం మీదుగా వెళ్తున్న యశ్వత్ పూర్- టాటానగర్, మైసూర్ -వారణాసి, యశ్వత్‌పూర్- జైపూర్ రైళ్లను రాయదుర్గం రైల్వేస్టేష న్లో ఆగేలా ఉత్వరువ్వాలని కేంద్ర సహాయ మంత్రి సోమన్నను కాలవ కోరా రు. ఈ కార్యక్రమంలో డి.హీరే హాళ్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

రైల్వే కేంద్ర సహాయ మంత్రికి వినతి పత్రం ఇస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త
నగరంలో రజాక్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం రైతు సంఘాలు, రైతు సహాయ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం, సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అం బిక లక్ష్మినారాయణ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. ఈ భూమిపై సమస్త జీవరాసులు, పక్షులు, పశువులు, ప్రజల సంతోషంగా ఆరోగ్యంగా జీవించాలంటే రైతు భాగుండాలన్నారు. రైతులు బాగుంటేనే ఆ గ్రామము ప్రాంతం, ఆ రాష్ట్రము, ఆ దేశం అభివృద్ధి చెందు తుందన్నారు. మల్లారె డ్డి మాట్లాడుతూ.. కరోనా సమయంలో సమస్యలు వ్యక్తులు ఇంటికి పరిమి తమైతే, రైతులు మాత్రమే వ్యవసాయం చేసి ప్రజలకు ఆహారాన్ని అందించాలని గుర్తు చేశారు. నరేంద్ర స్వరూప్ మాట్లాడుతూ.. తాను ఏర్పాటు చేసినటువంటి రైతు సహకార వేది క రైతులకు ఎంతో ఉపయోగప డుతుందని తెలియజేశారు. రైతు రన్న ఈ కార్యక్రమంలో ఆదర్శనాచురల్ వ్యవ సాయ రైతులను రైతు రత్న బిరుదుతో రెండు తెలుగు రాష్ట్రాల్లో 60 మందిని ఎంపిక చేసి, సన్మానించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో అనేకమంది ప్రముఖులు, శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థ ప్రతిని ధులు, యువకులు, రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

: రైతులను సన్మానిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

రైతుల ఉత్పత్తులను పరిశీలిస్తున్న ఎంపి

మైనార్టీల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

- ఇమామ్, మౌజాంలకు గౌరవ వేతనం మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేసిన ముస్లిం మైనార్టీలు
- మైనార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఘన సన్మానం

కదిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త
ముస్లిం మైనార్టీ అభజవృది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ర్నాముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇమామ్, మౌజంలకు గౌరవ వేతనంచెల్లించేందుకు ఉత్తర్వులు జారీ చేయడంతో ఇమామ్‌లు, మౌజంలు, మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఎమ్మెల్యే కందకుఇంట వెంకట ప్రసాద్‌కు ఆయన స్వగృహంలో దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైనా ర్టీలను ఉద్దేశించి కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా రాజకీయ జీవితంలో కొనసాగుతున్నానని కులాలకు, మతాలకు, సమానంగా అభివృద్ధి చేస్తున్నానని, కొంత మంది కుల మతాలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయడంతోపాటు మత విద్వేశాలు రెచ్చగొట్టే విధంగా చూస్తు న్నారని అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇమామ్‌లు, మౌజంలకు గౌరవ వేతనాలు ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ వేతనాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సంతోషించ దగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు ముస్లిం మైనార్టీలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇమామ్ మౌజం కౌన్సిల్ సభ్యులు ప్రభుత్వ ఖాజీ అంతర్ బాషా, ఖాజీమన్నాన్, హఫీస్ అక్రమ్, హఫీజ్ షకీల్, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ నియోజకవర్గంలోని ఇమామ్, మౌజంలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఇమాంలు, మౌజాంలు

విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండండి

- విద్యార్థి దశలో చదువు, మీ లక్ష్యాలు మాత్రమే కనిపించాలి - విద్యార్థినిలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

రామగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త
విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి, మంచి నడవడికతో ముందుకళ్లాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలి కల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినులతో కలసి క్రిస్మస్ వేడుక ల్లో పాల్గొన్నారు. ఇంటర్ వరకు ఇక్కడ తరగతులు ఉండడంతో వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థినీల నుంచి తెలుసుకున్న కొన్ని అంశాల గురించి ఆమె కొన్ని సూచనలు చేశారు. వాటర్ ప్లాంట్ పాడైందని, మరమ్మత్తులు చేయించమని విజ్ఞప్తి చేయగా, ఒక్క రోజులోనే ప్లాంట్ రిపేర్ చేయించి ఇస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆట స్థలం లేదని అక్కడున్న సిబ్బంది, విద్యార్థులు చెప్పగా, మండలం రెవెన్యూ అధికారులతో మాట్లాడి అనువైన స్థలం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థినీల మధ్య క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోసంగా ఉందన్నారు. ఇటీవల కొంత మంది సెల్‌ఫోన్లు చూసి చెడుదోవపడుతు న్నారని, ఇది ఎంత మాత్రం సరికాద న్నారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో మిమ్మ ల్ని చదివిస్తున్నారని, దానిని వమ్ము చేసుకోవద్దన్నారు. చదువు విలువ ఏంటన్నది అది కోల్పోతోనే తెలుస్తు ందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక లక్ష్యాన్ని పెట్టుకుని అందుకనుగుణంగా ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ఇద్దరు నిందితుల అరెస్ట్ 18 లక్షల విలువ చేసే బంగారం స్వాధీనం

హిందూపురం టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త
హిందూపురం పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 18 లక్షల విలువచేసే బంగారం ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు ఈ మేరకు సోమ వారం జిల్లా ఎస్పీ పట్టణంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిందితులు తాగుడికి బానిసై జులాయిగా తిరుగుతూ మద్యం ఇతర వ్యసనాలకు చోరీల మార్గాన్ని ఎంచుకున్నారని తాళం వేసిన ఇళ్లను పగటి పూట గమనించి రాత్రి సమయంలో చోరీలకు పాల్పడే వారిని తెలిపారు హిందూపురం సబ్ డివిజన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నిందితులు హిందూపురం పట్టణం రహమత్పు రం కు చెందిన అల్లా బకాష్, సయ్యద్ నూరుల్లాలతో పాటు చిలమత్తూరు మండలం నల్లబొమ్మనాయన పల్లి గ్యాంగ్ రేప్ కేసులో నింది తులు కూడా ఈ చోరీలకు పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు హిందూపురం ఆటోనగర్ క్రాస్ వద్ద నింది తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు కేసు చేదించిన పోలీసులను జిల్లా ఎస్పీ రత్న అభినందించారు ఈ మీడియా సమావేశంలో డిఎస్పి మహేష్, సిఐలు ఆంజనేయులు, కరీం, రాజగోపాల్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు

మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పి

స్వాధీనం చేసుకున్న బంగారం

సచివాలయంలో ఒక్కరే విధులు..

- మండల సచివాలయంలో ఐదుమంది ఉద్యోగులు ఉండగా.. ..అందులో ఇద్దరు సెలవు.. మరో ముగ్గురు సంతకాలు పెట్టి ఫీల్డ్‌కు వెళ్తారు - సచివాలయానికి తాళం.. ఇబ్బందుల్లో ప్రజలు

అగళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త
అగళి మండలంలో 11 సచివాలయాలకుగాను ఒక్కొక్క సచివాలయంలో 11 మంది ఉద్యోగులు ఉండాల్సి ఉండగా ఆలూరు సచివాలయంలో ఒక్కరంటే ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. అదే విధంగా కొమరేపల్లిలో సైతం ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. అల్లికెర సచివాలయంలో ముగ్గురు విధులు నిర్వహిస్తున్నారు. మధూడిలో ముగ్గురు, ఆర్‌జి.పల్లి సచివాల యంలో ఐదుగురు, పి.బ్యాడిగెరలో నలుగురు, హెచ్‌డి హల్లిలో ముగ్గురు, ఇనగలూరులో 3, కొమరేపల్లిలో 1, విధులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని సచివాలయంలో కార్యదర్శితోపాటు హార్టికల్చర్ అసిస్టెంట్ సర్వే యర్, ఇంజినీరింగ్ అసిస్టెం ట్లు విధులు నిర్వహిస్తుండగా అందులో పంచా యితీ కార్యదర్శి, హార్టికల్చర్ అసిస్టెంట్లు సెలవుపై వెళ్లారు. సర్వేయర్, రీ సర్వే కోసం సంతకం పెట్టి పనికి వెళ్లగా మండల వ్యాప్తంగా ఒక పిఆర్ ఇం జినీర్, 11 మంది ఇంజినీరింగ్ అసిస్టెంట్లకుగాను మండల వ్యాప్తంగా ఇద్దరు మాత్రం విధులు నిర్వహిస్తున్నారు. అగళి ఇంజినీరింగ్ అసిసె ంట్ సంతకం పెట్టి ప్రస్తు తం సిమెంట్ రోడ్ల పరిశీలనకు వె ళ్లడంతో, అదే విధంగా విఆర్‌ఓ సైతం సంతకం పెట్టిన పనిపైన బయటికి వెళ్తున్నారు. మండల కేంద్రంలోని సచివాలయంలో విధులు నిర్వహజంచేవారు కరువయ్యారు. 11 మందికిగాను నలుగురు విధులు నిర్వహిస్తుంటే అందులో ఇద్దరు సెల వుపై వెళ్లగా మరో ఇద్దరు ఫీల్డ్‌వ ర్కకు వెళ్లడంతో సచివాలయ బాధ్యతలు చూసేవారు కరువయ్యారు. ఇంజినీరి ంగ్ అసిస్టెం ట్; హార్టికల్చర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, అనిమల్ హస్బెండరీ, మహిళా పోలీస్, సర్వేయర్, విఆర్‌ఓలు, పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెం ట్, ఇలాంటి 11 పోస్టులు ఉండాలి. కానీ ఒకటి రెండుతోనే పనులు చేయా లంటే ఇబ్బందికర పరిస్థితి. ఉన్న సిబ్బందిపై పనిభారం అధికమవుతోంది. మండల వ్యాప్తంగా 50 నుంచి 60 సచివాలయ పోస్టులు ఖాళీగా ఉండటంతో వివి ధ పనుల నిమిత్తం సచివాలయంకు వచ్చే వారు ఇబ్బం ందులు పడు తున్నా రు. మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం ఉంటే దానిని ఇరిగేపల్లికి మ ఆరక్క డంతో మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం సైతం లేదు. ఇలా వివిధ రకాల పోస్టులు ఖాళీగా ఉండటంతో ఆయా పనుల నిమిత్తం సచివాల యాల కు వచ్చిన వారు ఒక చోట తాళం ఉండటం, మరో చోట ఒక్కరే విధు లు నిర్వ హించడం, ఇలాంటి కారణాలతో తమ కారణాలను ఎలా జరుపు కోవాలో తెలియక ఇబ్బందులు పడుతూన్నరు. కావున ఉన్నతాధికారులు చొరవ తీసుకుని మండలంలోని సచివాలయం పోస్టులను భర్తీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సచివాలయానికి తాళం వేసిన దృశ్యం

ఎమ్మెల్యే దగ్గుపాటికి ఏపి పంచాయితీ రాజ్ ఛాంబర్ ఘనంగా సన్మానం

- నేను ఎమ్మెల్యేస్థాయికి వచ్చానంటే పంచాయితీ రాజ్ ఛాంబర్ వల్లనే
- ఇందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాజేంద్ర ప్రసాద్‌కు కృతజ్ఞతలు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త
అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు ఏపి పంచాయితీరాజ్ ఛాంబర్ ఘనంగా సన్మానించింది. అనంతపుర ంజడ్పి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ పంచాయితీరాజ్ అధ్యక్షుడు,మాజీ ఎమ్మె ల్సీ ఎలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కమిటీతోపాటు ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. నేను ఎమ్మెల్యే స్థాయికి వచ్చానంటే కచ్చితంగా పంచా యితీరాజ్ ఛాంబర్ వలనేనని అన్నారు. ఆ రోజు ఎంపిపిగా ఎ మ్మెల్యే పరిటాల సునీత అవకాశం కల్పించారని, ఆ తర్వాత పంచాయితీరాజ్ ఛాంబర్‌లోకి రాజేంద్రప్రసాద్ తీసుకోవడం వలన తనకు అవకాశాలు వచ్చాయన్నారు. గతంలో సర్పంచుల హక్కుల కోసం గ్రామాల అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశామని అన్నారు. అప్పట్లోనే నారా లోకేష్ దృష్టిలో ఉన్నానని, ఆరోజే నాకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించేందుకు బీజం పడిం దన్నారు. మరోవైపు పంచాయితీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్య క్షుడు బాబురా జేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఒక మంచి మనస్సున్న వ్యక్తి అని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆయన ఎమ్మెల్యే అయ్యారంటే పంచాయితీరాజ్ ఛాంబర్ గర్విస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, నాయీబ్రాహ్మణ కార్పోర్షేన్ డైరెక్టర్ కడియాల కొండన్న, పంచాయితీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార దర్శి ప్రతాప్‌రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి, పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్‌రాజు, పంచాయితీరాజ్ రాష్ట్ర ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డేగల కృష్ణమూర్తి, ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునిరెడ్డి, పంచాయితీరాజ్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ధనుంజయ యాదవ్, పంచాయితీరాజ్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎ ంపిపి ఇస్మాయిల్, ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్యాలరావు, ఉమ్మడి అనంత పురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు భూషణ్, వెంగమ నాయుడు, పంచాయితీరాజ్ రాష్ట్ర కమిటీ నాయకులు ప్రతాప్‌నాయుడు, వేలూరు రంగయ్య, వీరేష్, సుబ్బరామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు రాయల్ మధు, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయితీరాజ్ ఛాంబర్ కిమటీ మెంబర్లు, సర్పంచుల సంఘం నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పంచాయితీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరిస్తున్న దృశ్యాలు

అనంతలో సభ్యత్వాల నమోదు కోసం భారీగా విరాళాలు

- ఒక్కరోజే 2.25 లక్షల రూపాయల విరాళం - ఎమ్మెల్యే దగ్గుపాటికి అందజేసిన టిడిపి నాయకులు
- విరాళాలు అందించిన నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి అభినందనలు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త
అనంతపురం నగరంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కోసం భారీగా విరాళాలు అందాయి. మూడవ డివిజన్‌కు చెందిన టిడిపి నాయకులు బోయ నాగరాజు 75వేలు, 44వ డివిజన్‌కు చెందిన టిడిపి నాయకుడు రాజేష్, 6వ డివిజన్‌కు చెందిన వెంకటస్వామి 50వేలు, 50వ డివిజన్‌కు చెందిన టిడిపి నాయకుడు నరేంద్రచౌదరి 50వేలు అందజేశారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటికి ఈ విరాళాలు అందించారు. విరా ళాలు అందించిన టిడిపి నాయకుల్ని ఎమ్మెల్యే దగ్గుపాటి అభినంది ంచారు. అనంతరం నాయకులతో విడివిడిగా సమావేశమై, సభ్యత్వ నమోదు పురోగతి గురించి ఆరాతీ శారు. ఇప్పటికీ కొన్ని డివిజన్లలో సభ్యత్వ నమోదు వెనుకబడి ఉన్నారని, ఇందుకు కారణాలేంటో చెప్పాలన్నారు. సభ్య త్వ నమోదు చేయించు బకునేంఉదకు చాలా మంది ఆకస్తి చూపిస్తున్నారని, కానీ ఇంకా చాలా మంది ఆ దిశగా వారిని ప్రోత్సహిం చలేదన్నారు. కొన్ని చోట్ల పేదలకు సభ్యత్వాల నమోదు చేయించేందుకు మనమే చొరవ తీసుకోవాలన్నారు. పెద్ద ఎత్తున విరాళాలు కూడా ఇస్తున్నారని, సభ్యత్వాల నమోదులో మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు గంగారామ్, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, రజక కార్పోరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి దాడి శ్రీనివాసులు, నాగు, కడ్డీ శీనా, కార్పోరేటర్ నారాయణ, ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వాలకు విరాళాలు అందజేస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

పెద్దవడుగూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త
పెద్దవడుగూరు మండలంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సోమవారం పర్యటించారు. ఆయన పర్యటనలో భాగంగా కదరగుట్టపల్లి కాలువ వద్ద వున్న గేట్‌ను ఎత్తి యాడికి కాలువకు నీటిని వదిలారు. అనంతరం గంగమ్మపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో చెరువులకు నీటిని నింపే మహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టదలిచామని ఏఏ చెరువులకు ఎక్కడి నుండి ఏ కాలువ ద్వారా నీళ్లు త్వరగా నింపే కార్యక్రమాన్ని చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కాలువ పూడికతీత పనులు, కాలువలో ఎటువంటి గడ్డి పడకుండా ఎప్పటికప్పుడు పరిశీలిం చాలని హెచ్‌ఎల్‌సి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కొప్లెల్ల రాజారెడ్డికి తెలియచే శారు. పెద్దవడుగూరు మండల కేంద్రంలో పర్యటించి ప్రజలతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, మండల తెలుగుయువత నాయకులు చిన్నవడుగూరు దివాకర్‌రెడ్డి, గంగరాజుయాదవ్, హరినాథ్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి చిరంజీవి, పరదేశి, ఆవుల ంపల్లి కేశవరెడ్డి, బాలిరెడ్డి, ప్రసాద్‌యాదవ్, పరదేశి శివనారా యణ స్వామి, కటిక హరికృష్ణరావు, కాశేపల్లి నాగేశ్వర్‌రెడ్డి, పెద్దవడుగూరు గజరాం పల్లికాలవ ప్రెసిడెంట్ రవిశేఖర్‌రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది పోలీసు బందోబస్తు నిర్వహించారు.

రైతులతో మాట్లా డుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి

గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

విద్యుత్ బిల్లులు తగ్గించే వరకు ఉద్యమిస్తాం..

- 27న వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో పోరుబాట - పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 23 ప్రభాతవార్త
కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించే వరకు వైసీపీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించనున్న పోరుబాట కార్యక్రమ పోస్టర్లను జిల్లా వైసీపీ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఉరవకొండ నియోజకవర్గ సమన్వయ కర్త విశ్వేశ్వర్‌రెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయ కర్త తలారి రంగయ్యలతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి నేతలు గత ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే విద్యుత్ చార్జీలు తగ్గించకపోగా రూ.15,485 కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని విమర్శించారు. విద్యుత్ చార్జీలు పెరగడం వల్ల ప్రజలతోపాటు అన్ని వర్గాలపై తీవ్ర భారం పడుతోందన్నారు. ప్రధానంగా కుటీర, మద్య తరహా పరిశ్రమలు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. తాడిపత్రిలో బండల ఫ్యాక్టరీలు, రాయదుర్గం, హిందూపురం, పెనుకొండ, పామిడి ప్రాంతా లలో కుటీర పరిశ్రమ లు మూతపడే స్థితికి చేరుకున్నా యన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలను తగ్గించే ందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురా వడంలో భాగంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల లో ర్యాలీలను నిర్వహించి విద్యు త్ అధికారు లకు వినతిపత్రా లు అందిం చడం జరుగుతోం దన్నారు. అందు లో భాగంగా అనంతపురం నగరంలోని బ్రహ్మంగారి గుడి వద్ద నుంచి పవర్ ఆఫీస్ వరకు ఈ నెల 27న ర్యాలీ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నేతలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అనంత, పార్టీ నేతలు

మహాకాలభైరవాష్టమికి పోటెత్తిన జనం

- భక్తి శ్రద్ధలతో అఖండ దివ్య జ్యోతి ప్రవేశం - రుద్ర భైరవ అలంకారంలో దర్శనమిచ్చిన కాలభైరవుడు
- వేలాది మందికి అన్నదాన కార్యక్రమం

అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో
మహాకాల భైరవాష్టమి సందర్భంగా ధర్మవరంలోని శ్రీ స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. సాక్షాత్తు పరమశివుని అంశంగా జన్మించిన భైరవునికి ప్రతి ఏటా జన్మాష్టమి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఆదివారం తెల్లవారు జాము నుంచే పూజలు ప్రారంభించారు. పూజారి ధనుంజయ ఆచారి భైరవున్ని విశేషంగా అలంకరించి.. పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారికి భక్తులచే అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఆలయం ముందు అఖండ దివ్య జ్యోతి ప్రవేశం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఓం నమో కాలభైరవా అంటూ దివ్య జ్యోతి వెలిగించారు. మధ్యాహ్నం వేలాది మందికి అన్నదానం నిర్వహించారు. భక్తులు భారీగా తరలిరావడంతో ఆ మార్గంలో రహదారులు స్తంభించి పోయాయి.